


గంభీరావుపేట: మల్లారెడ్డిపేటలో కేటీఆర్‌కు మద్దతుగా మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు, మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో సర్పంచ్ శ్రీధర్‌పంతులు,



సిరిసిల్ల రూరల్: బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మైనార్టీ నేత ఎండీ సలీం

# పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని అభివృద్ధిని మరింతగా కొనసాగించుకుందాం
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- రామన్నకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం





సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ , ఎల్లారెడ్డిపేట: దుమాలలో బీఆర్ఎస్‌కు మద్దతు పలుకుతున్న గౌడసంఘం నేతలు, ముస్తాబాద్: తుర్కపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన యూత్ సభ్యులు

గంభీరావుపేట, నవంబర్ 24: పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, సిరిసిల్ల ఎమ్మెల్యే గా మంత్రి కేటీఆర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుని తిరిగి అభివృద్ధిని కొనసాగించుకుందామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మల్లారెడ్డిపేటలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథులుగా కొండూరి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజరై మాట్లాడారు. ఐదేళ్లకోసారి అధికార దాహం కోసం ప్రతిపక్ష పార్టీల నేతలు బూటకపు మాటలతో గ్రామాల్లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనంగా మల్లారెడ్డిపేటలో 3720 మంది జనాభాకు గాను 2363 మంది ఆయా పథకాల ద్వారా లబ్ధిపొందారని వెల్లడించారు. గ్రామంలో 1078 మందికి రైతు బంధు, 983 మందికి ఆసరా పింఛన్లు, 24 కుటుంబాలకు 5 లక్షల చొప్పున రైతు బీమా, 130 మందికి కల్యాణ లక్ష్మి, 40 మంది కేసీఆర్ కిట్లతో లబ్ధి పొందారని తెలిపారు. ఇక్కడ సర్పంచ్ శెట్టి మహేశ్వరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కమటం రాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, సుతారి బాలవ్వ, భూంపెల్లి హన్మాండ్లు, శెట్టి రవి, బాల్‌చందర్, వార్డు సభ్యులు ఉన్నారు.

### సర్పంచ్ దంపతుల ప్రచారం

గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. 1500 మందితో వారు ప్రధాన రోడ్డు గుండా బీఆర్ఎస్‌కు మద్దతుగా నినాదాలు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

### లింగన్నపేటలో బైక్ ర్యాలీ

లింగన్నపేటలో బీఆర్ఎస్ నేతలు మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. గులాబీ జెండాలు పట్టుకుని వీధుల గుండా జై కేసీఆర్, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. ఇక్కడ ఉపసర్పంచ్ దుబాసి రాజు, నేతలు లింగన్నగారి దయాకర్‌రావు, బిల్లా గోపాల్, దొంతినేని వెంకట్రావు, బిల్లా రాజు, మెండె సుమన్, తలారి అంజయ్య, కృష్ణమూర్తిగౌడ్ ఉన్నారు.

### కేటీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

నర్మాలలో బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్ ఆధ్వర్యంలో నేతలు కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీడీ పింఛన్ లబ్ధిదారు రాజబోయిన అర్చన కాళ్లు మొక్కి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థించారు.

### అభివృద్ధికే పట్టం కట్టండి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 24 : అభివృద్ధి ప్రదాత రామన్నకే మరోసారి భారీ విజయాన్ని అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు గులాబీ జెండాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ విద్యానగర్‌లో గడపగడపకూ వెళ్లి కేటీఆర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు, వార్డు కమిటీ అధ్యక్షులు, నాయకులు, బూత్ కమిటీల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిపేటలో ఇంటింటా ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 24: దుమాలలో గౌడ సంఘం నాయకులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, వైస్ ఎంపీపీ కదిరె భాస్కర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నాయకులు గంట కార్తీక్‌గౌడ్, పొన్నం బాలకిషన్‌గౌడ్, గంట బాలాగౌడ్, నాగుల ప్రదీప్‌గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, కొలనూరి శంకర్, బట్టు రాజు, అంకం వెంకటేశ్ ఉన్నారు.

### కేటీఆర్‌కు అఖండ విజయం..

సిరిసిల్ల రూరల్, నవంబర్ 24: అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్ మరోసారి సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదంతో అఖండ విజయం సాధిస్తారని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె, రాళ్లపేట, మండెపల్లిలో ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస తంగళ్లపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. చిన్నలింగాపూర్, నర్సింహులపల్లె, బాలమల్లుపల్లెలో డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా మ్యానిఫెస్టో పత్రాలను అందిస్తూ, కేటీఆర్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చైర్మన్ దుబ్బాక రమేశ్, ఎంపీటీసీ బైరినేని రాము, సభ్యుడు దుబ్బాక శ్రీనివాస్ ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, జ్యోతినగర్, ముష్టిపల్లి, పెద్దూరు, సర్దాపూర్, బోనాల, చిన్నబోనాల, జగ్గరావుపల్లె, సర్దాపూర్, డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టో పత్రాలు అందజేసి, కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### కేటీఆర్‌కు భారీ మెజార్టీ ఖాయం

మంత్రి కేటీఆర్‌కు భారీమెజార్టీ విజయం ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ అన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ పడిగెల మానస, పార్టీ నేతలతో కలిసి భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘానికి చెందిన 50 మంది యువకులు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల నాయకుడు ఎండీ సలీం, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు గంగరాజు బీఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. చీర్లవంచలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, అంకారపు రవీందర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జంగపల్లి శేఖర్, సల్లంగుల బాలకృష్ణ, క్యారం జగత్, చందు, సద్ద రోజా, సాహేద బేగం, నస్రీన్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రారావు, తాండ్ర రవీందర్‌రావు, నులుగొండ శ్రీనివాస్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్య యాదవ్, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, బీఆర్ఎస్ నేతలు గండ్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, బూర నరేశ్‌కుమార్, గుగిల్ల అజయ్, బూర తిరుపతి, నర్మేట ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్ అలీ, కంది భాస్కర్‌రెడ్డి, సర్పంచులు నకీర్తి బాలమల్లు, బాలసాని పరశురాములుగౌడ్, గనప శివజ్యోతి, ఎంపీటీసీలు గుగ్గిల్ల లావణ్య, బుస్స స్వప్న, బీఆర్ఎస్ నేతలు గనప మదన్‌రెడ్డి, బుస్స లింగం, మాసిపెద్ది రవీందర్‌రావు, సురేశ్, డాక్టర్ నక్క రవి, సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపీటీసీ నలువాల జలంధర్‌రెడ్డి, గామాధ్యక్షుడు బియ్యాల కొండల్‌రావు, యూత్ అధ్యక్షుడు మహేందర్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఉమ్మారెడ్డి సత్యనారయణరెడ్డి, ఉపసర్పంచ్ బ్రహ్మం, సత్యారెడ్డి, స్వామి, శ్రీకాంత్, మహేశ్, బాలకృష్ణ, అనిల్, మధు, ఎంపీపీ పడిగెల మానస తదితరులు ఉన్నారు.



సిరిసిల్ల రూరల్: చంద్రంపేటలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్లు రాజిరెడ్డి, సత్య,నేతలు



సిరిసిల్ల రూరల్: మండెపల్లిలో మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

### బీఆర్ఎస్‌లో చేరికలు

ముస్తాబాద్, నవంబర్ 24: జిల్లాలో మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసిన యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎంపీపీ జనగామ శరత్‌రావు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, సర్పంచ్ కాశోళ్ల పద్మ పేర్కొన్నారు. శుక్రవారం తుర్కపల్లిలో ప్రచారంలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన 25 మంది బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. యూత్ సభ్యులు శివ్వని వివేక్, కాసోల్ల విష్ణు, గూడెపు వెంకటేశ్, మచ్చ రంజిత్, మచ్చ ప్రశాంత్, కాసోల్ల కార్తీక్, శ్యాగ జితేందర్, ఎనుగందుల సతీశ్, జోగెల్లి శంకర్ బాబు, జోగెల్లి నవీన్, నగునూరి చరణ్, చింతకింది ప్రమోద్, కాసోల్ల శ్రీనివాస్, లింగంపెల్లి శ్రావణ్, కాసోల్ల అంజన్ కుమార్, తాడూరి శ్రావణ్, గుండని ఆనంద్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కడ సర్పంచ్ కాసోల్ల పద్మ , దుర్గాప్రసాద్, గ్రామాధ్యక్షుడు జవ్వాజి బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రొడ్డ దేవదాస్, యూత్ సభ్యుడు కాసోల్ల సాయిప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు అంకని రంజిత్, నగునూరి చందు, దుర్గాప్రసాద్, మల్లయ్య, బాలయ్య, రాజనర్సు, భూమయ్య, భానుచందర్, ప్రభుదాస్, సాయి, మోహన్, నరేశ్, తిరుపతి,శ్రీను, రాజు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు


**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT VEMULAWADA**
O.S. No. 04 OF 2023
Between:-
**1. Indoori Manavva,**
**2. Indoori Srikrupa** and
**3. Indoori Radhakrishna.**
Plaintiff No's 2 & 3 are Minors under the Guardianship of their Paternal Grand Mother i.e. the Plaintiff No. 1
...Plaintiffs
**AND**
**State Bank of India, Vemulawada Branch & Another**
...Defendants
To whomsoever concerned
**SUMMONS**
Take notice that the above named plaintiffs have filed the above suit for **Declaration of legal heirs of late Indoori Prasad and late Indoori Vanaja** for return of Gold ornaments deposited in the Defendant No.1's bank i.e., State Bank of India, Vemulawada Branch and the above case is posted on 23-01-2024 for appearance
So those who are interested to claim or any objection and they may be appear before this court on 23 January, 2024 at 10-30 A.M. Otherwise the above suit will be heard and determined as per law
**// BY THE ORDER OF THE COURT//**
Sd/- N. THIRUMAL GOUD & N. SAMPATH KUMAR, Advocates
Vemulawada. Cell: 98667 53752, 92999 97837




గంభీరావుపేట: నర్మాలలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న యూత్ అధ్యక్షుడు రత్నాకర్




సిరిసిల్ల రూరల్: బీఆర్ఎస్‌లో చేరిన వడ్డెర సంఘ యువకులతో రామ్మోహన్, ఎంపీపీ మానస, చీర్లవంచలో బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్‌వీ నేత నాగరాజు , నేతలు